తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

మంగళవారం
03 మార్చి 2026

పేజీలు : 11

Follow :



## హైస్కూల్‌లో టాయిలెట్ల నిర్మాణానికి నిధులు

### మంజూరు చేయించిన మంత్రి వాకిటి శ్రీహరి

**అమరచింత (జనంసాక్షి) :**

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌కి మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేసిన పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి కల్లు గీత విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆదేశానుసారంగా మరుగుదొడ్ల నిర్మాణానికి 9 లక్షల రూపాయలతో నిధులు మందులు చేశారు. జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ హెచ్‌ఎం టీచర్స్ బృందం కలిసి మండల నాయకుల ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్‌ఎం అరుణ్ కుమార్, మున్సిపాలిటీ చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్, వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జే ప్రకాశం, మక్తల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోఫిక్ రమేష్ ముదిరాజ్ అశ్విక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మన్‌పేటకు తారల కళ

### విరోష్ దంపతుల రిసెప్షన్, వ్రతం
### విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా స్కాలర్‌షిప్పులు



**అచ్చంపేట మార్చి 2 (జనంసాక్షి) :** ప్రముఖ తెలుగు సినీ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన వివాహ రిసెప్షన్, సత్యనారాయణ స్వామి వేడుకలు ఆయన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూర్ మండలం, తుమ్మన్‌పేటలో ఘనంగా నిర్వహించారు. స్వగృహంలో బంధువులు, రాజకీయ నాయకులు, అభిమానులు, గ్రామస్తుల సమక్షంలో ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. సాధారణంగా సెలబ్రిటీ వివాహ వేడుకలు నగరాలకు పరిమితమవుతుండగా, విజయ్ దేవరకొండ స్వగ్రామంలో వేడుకలు జరపడం గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. దీంతో తుమ్మాన్‌పేట పరిసర ప్రాంతాలు శోభాయమానంగా మారాయి. ఈ వేడుకలకు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎంఎల్‌ఏ కసిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్ నాయక్ దంపతులు, మాజీ మంత్రులు పోతుగంటి రాములు, నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు నేతృత్వంలో అచ్చంపేట సీఐ నాగరాజు, బల్మూర్ ఎస్సై రాజేందర్ పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సినీ ప్రముఖుడైన విజయ్ దేవరకొండ తన మూలాలను మరిచిపోకుండా స్వగ్రామంలో పెళ్లి వేడుకలు జరపడం సామాజికంగా సానుకూల సందేశంగా మారింది. గ్రామీణ ప్రాంతాలకూ ప్రాధాన్యం ఇచ్చే దృక్పథం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. సెలబ్రిటీ స్థాయి ఉన్నప్పటికీ, సంప్రదాయబద్ధంగాస్వగ్రామంలో సత్యనారాయణ స్వామి వ్రతం, రిసెప్షన్ నిర్వహించడం, ఇక మరోవైపు, ఈ వేడుకలతో తుమ్మన్‌పేట గ్రామం ఒక్కరోజులోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మొత్తంగా ఈ వివాహ వేడుకలు వ్యక్తిగత ఆనందాన్ని మించిన సామాజిక ఉత్సవంగా మారి, గ్రామానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

**విద్యార్థులకు కానుక**

విజయ్ దేవరకొండ సొంత డివిజన్ అచ్చంపేట విద్యార్థులకు 'విరోష్' కానుక ప్రకటించారు. ఈ ఏడాది నుంచి అచ్చంపేట డివిజన్ విద్యార్థులకు 9, 10 తరగతుల్లో ఫస్ట్, సెకండ్ ర్యాంకర్లకు తమ ఫౌండేషన్ ద్వారా స్కాలర్‌షిప్పులు ఇస్తామని విజయ్ దేవరకొండ ప్రకటించారు.

# గుండె పగిలి.. గూడు చెదిరి

### ప్రాణాలు కోల్పోయిన శ్రీశైలం ప్రాజెక్టు మరో నిర్వాసితుడు





**పెబ్బేరు మార్చి 2 (జనం సాక్షి) :** నాలుగు దశాబ్దాలుగా శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుడు జీవో 98 ప్రకారం ఉద్యోగం కోసం పోరాటం చేస్తూ, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఉద్యోగం రాధేమోనన్న బెంగతో గుండె పగిలింది. ఈ సంఘటన సోమవారం తెల్లవారుజామున పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది . శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపులో ఇల్లు భూములు కోల్పోయిన వారి కోసం జీవో నెంబర్ 98 ద్వారా ఉద్యోగాలు కల్పించాలని జీవో ప్రకారం గ్రామానికి చెందిన కురుమన్న ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీనికోసం పోరాటంలో భాగంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆరు నెలలు నిరంతరం నిరవధిక రిలే దీక్షలు చేశారు పెబ్బేరు మండలం రంగాపూర్ జాతీయ రహదారిపై దిగ్బంధనంలో పాల్గొనటమే కాకుండా, రాష్ట్ర సచివాలయంలో మంత్రులను ఐఏఎస్ అధికారులను నిరంతరం కలుస్తూ జీవో 98 ప్రకారం ఉద్యోగాల సాధన కోసం తీవ్రంగా శ్రమించాడు. తన వయసు మించిపోతుందని, ఇటు టిఆర్ఎస్ అటు కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా తమను నిర్లక్ష్యం చేస్తున్నాయని నిరంతరం క్షోభ పడుతూ సోమవారం రోజు తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందారు. ఈ వార్త తెలిసిన మూడు తాలూకాల నిరుద్యోగ నిర్వాసితులు పెద్ద ఎత్తున గుమ్మడం గ్రామానికి చేరుకొని, కురుమన్నకు ఘనంగా నివాళు లర్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసిత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**నర్సాపూర్, మార్చి 2 (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణంలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను సోమవారం నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, మండల తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ టి టి వి ఆర్ జూనియర్ కళాశాలలో, స్థానిక ఎల్లెంకి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలో ఇంటర్ పరీక్షలు సజావుగా సాగుతున్నాయని మరియు పరీక్షా కేంద్ర చుట్టుపక్కల వాతావరణం చాలా ప్రశాంతంగా ఉందన్నారు. ఈ ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఇదేవిధంగా ప్రశాంతంగా సజావుగా సాగేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమయంలో ఆర్డీవో రామకృష్ణ తోపాటు తాసిల్దార్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

### ఎల్ఓసి అందించిన
## అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ మార్చి 2 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని. సోమవారం అలంపూర్ క్యాంప్ ఆఫీసులో అయిజ మండలం యాపదిన్నె గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి.రంగారెడ్డి ఆపరేషన్ కొరకు 5,00,000. రూపాయల ఎల్ఓసి కాఫీని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మంగళవారం అలంపూర్ ఆలయం మూసివేత



**అలంపూర్ మార్చి 2 (జనంసాక్షి):** మంగళవారమునాడు ɾకేతుగస్త సంపూర్ణ చంద్ర గ్రహణ ఉన్న సందర్భంగా తేది: నాడు- 03.03.26 మంగళవారము నాడు ఉ|| ప్రాత: కాల పూజల అనంతరం ఉదయం గం. 7-00లకు ఉభయ ఆలయముల తలుపులు మూసి వేసి దర్శనము లు నిలిపి వేయవలసి వున్నదని ఆలయ అర్చక స్వాములు సూచించి యున్నారు. కావున తేది:-03.03.2026 నాడు ఉదయం గం. 7-00 నుండి పూర్తిగా దర్శనములు నిలిపి వేయడమైనది. కావున భక్తులు గమనించగలరని.. ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం తేది: 04.03.2026 బుధ వారము నాడు ఉదయం ఆలయ శుద్ధి, మహా సంప్రోక్షణ నిర్వహించ, తర్వాత ఉదయం 9-00లకు మహా మంగళ హారతితో ఆలయములు తెరచి భక్తులకు దర్శనములు పున: ప్రారంభించ బడును.. వారు ఒక ప్రకటనలో తెలిపారు.

### మాదిగ ప్రజాప్రతి నిధులకు
## ఎమ్మార్పీఎస్ సన్మానం



**చేర్యాల (జనంసాక్షి) :** చేర్యాల మద్దూరు కొమురవెల్లి దూలమిట్ట మండలాల పరిధిలో ఇటీవల జరిగిన సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలు ప్రజాప్రతి నిధులకు ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఓ ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు, జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదయ్య మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవలు అందించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు ఎమ్మార్పీఎస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో చేర్యాల మున్సిపల్ చైర్పర్సన్ ముస్త్యాల అరుణ -బాల నర్సయ్య, కౌన్సిలర్ కొమ్మురాజేశ్వరి-నర్సింగరావు, ఆకునూర్ సర్పంచ్ కొమ్ము రవి, మద్దూర్ సర్పంచ్ దామెర మల్లేశం, చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్, పాత దొమ్మట సర్పంచ్ గంపల భవాని- కిషన్ ఆయా మండలాల మాదిగ ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ఈ చేర్యాల డివిజన్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి సానవాల ప్రసాద్,చేర్యాల మండల ఇంచార్జి కొక్కొండ రవీ, మాదిగ ఉద్యోగ సమాఖ్య జిల్లా అధ్యక్షులు మరాటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పశు వైద్యం ..మూగజీవాల పాలిట శాపం

**ఊర్కొండ మార్చి 02, (జనంసాక్షి) :** పశు సంపద పెరగాలి.. పాల ఉత్పత్తులు పెంచాలని అధికారులు పలుమార్లు చెబుతున్నారు తప్ప పశువులకు రోగాలు వస్తే నివారించడానికి వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండాలని ఆదేశాలు ఇవ్వరు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఊర్కొండ పేటలోని పశు వైద్యశాలలో డాక్టరు అందుబాటులో లేకపోవడం వల్ల , అటెండర్ , కాంపౌండర్ గాని విధులకు సక్రమంగా హాజరుకాక పోవడంతో ఉర్కొండ పేట వెటర్నరీ హాస్పిటల్ పరిధిలో సుమారు 5 గ్రామ పంచాయతీల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు మల్లేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పశువుల ఆసుపత్రి పరిధిలో సుమారు మూడు నుంచి నాలుగువేల పాడి పశువులు ఉంటాయి. డాక్టర్లు ఎప్పుడు వస్తారో ఎప్పుడో కారు తెలి యని పరిస్థితి ఉంటుంది. అంగట్లో అన్నీ ఉన్న అల్లు ని నోట్లో శని ఉన్నట్టు ఆస్పత్రి ఉన్న లేకపో వడంతో ప్రైవేటు డాక్టర్లను సంప్రదించవలసి వస్తుంది. అందువల్ల రైతులకు చాలా నష్టాలు వచ్చే పరి స్థితి ఉంది. కావున ప్రజా ప్రతినిధులు ఈ విషయం పై పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు మేలు చేసే విధంగా సమస్య పరిష్కరించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోరుకొండ పేటకు చెందిన మల్లేష్ గౌడ్ చెందిన ఆవుకు దవఖాన సిబ్బంది స్పం దించకపోవడంతో ప్రైవేట్ డాక్టర్ని సంప్రదించి 15000 ఖర్చు చేయవలసి వచ్చిందని రైతు మల్లేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం



వచ్చిన ఇం జక్షన్లు మందులు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటు న్నారని మల్లేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనై నా ప్రజాప్రతినిధులు సమస్యని ష్కరించి రైతులకు న్యాయం చేయాలని సందర్భంగా తెలియజేశారు.

### అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ
## చేసిన సర్పంచ్ రమేష్ నాయక్



**ఊర్కొండ మార్చి 02, (జనంసాక్షి):** మండలంలోని గుండ్ల గుంటపల్లి సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జర్పులావత్ రమేష్ నాయక్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో నాణ్యత గల గుడ్లను అందించాలని, పౌష్టికాహారం లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని అంగన్వాడి టీచర్ రజినీకి తెలిపారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు అందించే గుడ్లు చిన్నవిగా ఉన్నాయని వాటిని ఉన్నత అధికారులు పరిశీలించి కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. వారి వెంట ఉప సర్పంచ్ కొండల్ తదితరులు ఉన్నారు.

### మున్సిపల్ కార్మికులకు
## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**మఖ్తల్, మార్చి 02 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మక్తల్ కమిటీ ఆధ్వర్యంలో రెండు నెలల పెండింగ్ వేతనాలు, నాలుగు నెలల పిఎఫ్ పెండింగ్ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొలిమి రాములు అధ్యక్షత వహించగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ హాజరై ప్రసంగిస్తూ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని జీవో ఉన్నప్పటికిని జీతాలు చెల్లించకుండా అలసత్వం చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ చట్టాన్ని అమలు చేయకుండా దాటవేత ధోరణి ఏంటని ప్రశ్నించారు. రెండు నెలల జీతాలు పెండింగ్ ఉండడం కారణంగా కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు. వైద్య ఖర్చులు, ఇంటి రెంట్లు, కరెంటు బిల్లులు, పిల్లల పాఠశాల ఫీజులు తదితర విషయాలు అప్పులు చేసుకొని చెల్లించి మరి వడ్డీలు కట్టలేని స్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే పిఎఫ్ పెండింగ్ డబ్బును చెల్లించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జి కృష్ణయ్య, బండారి బాలు, రామలింగం, గిరి జాకీర్, టీ మూర్తి, బాలకృష్ణ పాల్గొన్నారు.




### ప్రజా సమస్యలపై నిరంతరం
## పోరాడిన వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు
### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో మార్చి 02, (జనంసాక్షి):** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. సోమవారం కలెక్టరేట్ లో శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, క్రీడలు యువజన శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఏ ఓ భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం, కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**అమీన్పూర్, మార్చి 2 (జనంసాక్షి):** ప్రజలకు ఏర్పడుతున్న ఇబ్బందులను కాలనీలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం బీరంగూడ శివాలయం చౌరస్తాలో గత కొంతకాలంగా ఉన్న డ్రైనేజ్ సమస్యపై జిహెచ్ఎంసి డి ఈ వెంకటరమణతో కలిసి పరిశీలించారు. చాలాకాలంగా డ్రైనేజ్ లీకేజీ తో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఉన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా డిఇ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

# క్రీడలు నిత్య జీవితంలో భాగం కావాలి



- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీరంగూడలో ఘనంగా ముగిసిన మల్లికార్జున హిల్స్ ప్రీమియర్ లీగ్

**అమీన్పూర్, మార్చి 2 (జనంసాక్షి):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి జీవితంలో క్రీడలు భాగం కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని మల్లికార్జున హిల్స్ కాలనీలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన మల్లికార్జున హిల్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో వ్యక్తుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలు పెంపొందించడంలో ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో శారీరక శ్రమ లేకపోవడం మూలంగా




అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రతి రోజు గంటసేపు వ్యాయామానికి సమయం కేటాయించి ఆరోగ్య కరమైన జీవనాన్ని కొనసాగించాలని కోరారు. ప్రతి సంవత్సరం మల్లికార్జున హిల్స్ ప్రీమియర్ లీగ్ పేరుతో క్రీడా పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులు నందారం రమేష్ గౌడ్ ను ఆయన అభినందించారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బోరు డ్రిల్లింగ్

- తండాల్లో సమస్యల పరిష్కారానికి కృషి
- భాస్కర్ నాయక్





**మిడ్జిల్ మార్చి 2 (జనంసాక్షి):** సొంత నిధులతో తాండాలోని బోర్డులింగ్ చేయించి. తాండావాసుల మంచినీటి సమస్య.పరిష్కారానికి కృషి చేస్తున్నార ని జరుపుల భాస్కర్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఈదులబావి తాండ గ్రామపం చాయతీ పరిధిలో కాటోని గడ్డ తాండలో భాస్కర్ సొంత నిధులతో తండావాసులు గత కొన్ని రోజులు గా మంచినీటి సమస్యలతో ఇబ్బందుల కు గురవు తున్నారు తండా నాయకులతో సమస్యను తెలుసు కున్న భాస్కర్ నాయక్ తండాలోని సొంత నిధులతో బోరు డ్రిల్లింగ్ చేయించారు. జీవితంలో ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగులు వేస్తున్నానని తండావాసులందరూ ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని సొంత నిధులతో బోరు డ్రిల్లింగ్ చేయిం చిన భాస్కర్ నాయక్కు తండావాసులు కృతజ్ఞత లు. వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సక్రు నాయక్. రమేష్ నాయక్.లతో పాటు. తాండ ప్రజలు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి.. అండగా ఉంటాను

- బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే
- ఇల్లు యజమానులు నష్టపోకుండా సరికొత్త ప్రణాళిక



**అమీన్పూర్, మార్చి 2 (జనంసాక్షి) :** చందా నగర్ జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్, బంధం కొమ్ము మీదుగా అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వరకు చేపడుతున్న 150 అడుగుల రహదారి విస్తరణలో నష్టపోతున్న భూమి, ఇళ్ల యజమానులు అధైర్య పడవద్దని.. వారికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని పటాన్చెరు శాసనస భ్యులు గూడెం మహిపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం ఉదయం బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులపై అన్ని శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్య త్తు అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం రహదారి విస్తరణ పనులు చేపడు తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో బంధం కొమ్ము రహదారి పక్కనే చెరువు ఉండడం మూలంగా ఒకే వైపు 150 అడుగుల రహదారి విస్తరణ మూలంగా ఇళ్ల యజమానులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని ఇటీవల స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. రహదారి విస్తరణ మూలంగా ఎవరికి ఇబ్బందులు తలెత్తకుం డా.. చెరువు సమీపంలో రహదారికి సమాం తరంగా బ్రిడ్జి నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సానుకూలంగా స్పందించిన అధికారులు.. ఈ అంశాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య ను పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్లి ఇళ్ల యజమానులు నష్టపో కుండాకి భరోసా అందించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిష నర్ ప్రదీప్ కుమార్, ఎమ్మార్వో వెంకటేష్, మున్సి పల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, శాఖల అధికా రులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## శ్రీరాములపల్లి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు

**కోహెడ మార్చి 02 (జనంసాక్షి):-** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ పోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం 8 సీసీ కెమెరా లను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హుస్నాబాద్ ఏసీపీ సదానందం హాజరై ఆయన చేతుల మీదుగా సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క కెమెరా వంద మంది పోలీస్ లతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ సిఐ శ్రీను, కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ , విపిఓ జి. వేణు, సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామానుజన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



**కృష్ణ, మార్చి 2 (జనంసాక్షి):** సైన్స్‌లో విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని . కృష్ణ మండలంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో శనివారం, సోమవారం రెండు రోజులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా కున్సీ ,చెగుంట, గుడేబల్లూర్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రినివాస్ రామానుజన్ ఎఫెక్ట్ కనుకోవడంద్వారా భౌతిక శాస్రంలో 1930 లో నోబెల్ పురస్కారం అందుకున్నారనీ అన్నారు. సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి అందు కున్న ఆసియాలో మొదటి వ్యక్తి రామానుజన్ అన్నారు. కాంతి ఒక పారదర్శక పదార్థం గుండా ప్రయాణించినప్పుడు విక్షేపణం చెంది దాని తరంగ ధైర్యం మరదని రామన్ ఎఫెక్టు అంటారనీ అన్నారు.అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థులు బాగా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాక్షించారు. విద్యార్థి అనుకుం టే ఏదైనా సాధిస్తారనీ అన్నారు.రాబోయే రోజుల్లో బాగా చదివి గొప్ప డాక్టర్లు ఇంజనీరు కావాలని అన్నారు అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్, మాథెమాటిక్స్ మోడల్స్ ను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో మల్లారెడ్డి రాయచూరు అగ్రికల్చర్ సభ్యులు,పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్, ప్రిన్సిపాల్ షీలా, మలికార్జున అనిల్ స్వాతి మేడం ఉపాధ్యా యుల బృందం పాల్గొన్నారు.కున్సి, కృష్ణా గుడేబల్లుర్, చేగుంట విద్యార్థులు ఉపాధ్యాయులు, పాల్గొని విద్యార్థులు తయారు చేసిన మోడల్స్ పరిశీలించారు.

# ప్రజావాణికి 21 ఫిర్యాదులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి,అధికారులకు సూచించారు.ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీ పై డ్రోన్స్ దరఖాస్తులకు ఆహ్వానం



**పెద్ద శంకరం పేట( జనంసాక్షి):** పెద్ద శంకరంపేట్‌లో స్వయం సహాయక సంఘాలకు ౹ా౹ా+, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. ఒక్కోటి రూల్ పై గరిష్టంగా రూపాయలు నాలుగు లక్షల వరకు రాయితీ కల్పిస్తామని రాయితీ కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ కోరారు. ఆసక్తికర రైతులు, గ్రామ సంఘాల ప్రతినిధులు మండల వ్యవ సాయ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకోగలరని కోరారు.

# సమీకృత వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

**చేర్యాల ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి**



**చేర్యాల మార్చి 02 (జనంసాక్షి) :** చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం సమీకృత వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో చేర్యాల ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి హాజరై మాట్లాడారు. వ్యవసాయంలో ఆవులను, గేదెలను, మేకలను, కోళ్ల లాంటివి అన్నిశీటిని సమీకృతంగా రైతులు పెంచుకోవడం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. ఆవులు, గేదెలు ఇచ్చే పాలు, గొర్రెలు, మేకలు, కోళ్ల మాంసం విక్రయిస్తే రైతులకు లాభం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పశువుల నుంచి వచ్చే పేడతో ఎరువు తయారు చేసి రైతు ఉపయోగించుకోవచ్చు లేదా ఇతరులకు అమ్మి కూడా లాభాలు పొందవచ్చని అలాగే భూసారాన్ని కాపాడవచ్చని తెలిపారు. ప్రకృతి విపత్తులు హెయిర్ వడగండ్ల వాన వచ్చినప్పుడు ప్రధాన పంట దెబ్బతిన్నా కానీ మిగతా వనరుల ద్వారా రైతు నష్టపోకుండా ఉండగలుగుతాడని అందుకే పూర్వీకులు పాడి పంట ఈ రెండు అనుసంధానం చేసి వ్యవసాయం చేసేవారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబం కోసం ప్రాచీన వరి విత్తనాలు అయినా చిట్టి ముత్యాలు, బుడమ వడ్లు, పొట్టి మొలకల విత్తనాలతో సేంద్రియ వ్యవసాయం చేయాలని తెలిపారు. విత్తనాలు కావలసిన వారికి ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మండల అధికారి పులి భోగే శ్వర్ మాట్లాడుతూ.. సమీకృత వ్యవసాయం లో వివిధ రకాలైన పంటలను పండించాలని తెలి పారు. మొక్కజొన్న శైలేజీ పద్ధతి ద్వారా రైతులు ఆదాయం పెంచుకోవచ్చని, పంట మార్పిడి కూడా జరిగి పంటలకు తెగుళ్లు తగ్గి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ సదస్సులో సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్తా, ఉపసర్పంచ్ సురేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ గుజ్జు శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ శ్రావ్య, , రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ స్కూల్ లోగర్భిణీ స్త్రీలకు శ్రీమంతం



**చిన్న శంకరంపేట్ మార్చ్ 2 (జనంసాక్షి):** మండలంలోని గజగట్ల పల్లి గ్రామంలో అంగన్వాడీ స్కూల్లో ఈరోజు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది. మరియు చిన్న పిల్లలకు అన్న ప్రసాదం చేయించడం జరిగింది. సర్పంచ్ నాగ భూషణం, హెడ్ మాస్టర్ గాలయ్య, అంగన్వాడీ టీచర్లు వసంత, స్వప్న,ఆశ వర్కర్ రాజమని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వి వో లీడర్లు, ఆయాలు,గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు, పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు




**మల్దకల్ (జనంసాక్షి):** మండల పరిధిలోని ఎల్కూరు గ్రామంలో సోమవారం గ్రామ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏఓ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చెయ్యడంతో కలిగే ప్రయోజనాలని, లాభాలను రైతులకి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో దేశీ పశువులు, ఆవుల ఆధారంగా జీవామృతం , బీజామృతం వంటి పద్ధతులతో రైతులు క్షేత్రస్థాయిలో పంటల సాగు చెయ్యడం ద్వారా క్రిమిసంహారక మందులు,పురుగు మందుల వాడకం తగ్గుతుందని, రైతులు ప్రకృతి వ్యవసాయం చెయ్యడం వలన మార్కెట్ లో అధిక ధరలు పలుకుతాయని కావున ప్రకృతి వ్యవసాయం చెయ్యాలని తెలిపారు .ప్రకృతి వ్యవసాయ రైతు గణపతి రెడ్డి కుర్తిరావులుచెరువు తమ యొక్క అనుభావాలను రైతులతో పంచుకున్నాడు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె కిషోర్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## గుండాల శివాలయ హుండీ లెక్కింపు



**వెల్దండ (జనంసాక్షి) :** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం హుండీ ఆదాయం లెక్కింపు చేపట్టారు. ఇటీవల జరిగిన మహాశివరాత్రి పర్వదినానికి పురస్క రించుకొని ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇక్కడ 15 రోజులపాటు జాతర ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కానుకలు విరాళాల రూపంలో సమర్పించిన ఆదాయాన్ని ఆలయ ఇన్స్పెక్టర్ వినాదరి, ఈవో ప్రసాద్, ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ, సంతోష్ శర్మ, సురేష్ శర్మ నరహరి శర్మ, మరియు కమిటీ సభ్యుల సమక్షంలో హుండీ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. ఆలయ హుండి ఆదాయం లెక్కింపు మొత్తం రూ. 2 లక్షల 44 వేల 74 రూపాయలు నిరాళంగా వచ్చాయని, బంగారు వెండి, నాణేలు విరాళంగా ఏమీ రాలేదని వారు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత




**శివ్వంపేట మార్చి 2 (జనంసాక్షి) :** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ దాత కె.వి. సోమయాజులు (సీనియర్ అకౌంట్ ఆఫీసర్) విద్యుత్ శాఖ వారి సహకారంతో మండల పరిధిలోని చండీ, పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు 50 ఎగ్జామ్ కిట్ల ను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, సురేందర్ లు మాట్లాడుతూ హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు వారి ట్రస్ట్ సహకారంతో విద్యా సామాగ్రి అందజేయడం అభినందనియమన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆతరువాత దాత కె.వి. సోమయాజులకు విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదన్ కుమార్, శ్రీధర్ రావు, చెన్నానాయక్, జగదీశ్వర్, వేణుగోపాల్ రెడ్డి, వామనశర్మ, దయానంద్ రెడ్డి, వెంకట్ రామారావు, అరుణ, గౌరీ శంకర్, షాబుద్దీన్ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన
## బర్కత్‌పల్లి సర్పంచ్ మేల్కడి నవ్య రాజు



**వెల్దండ మార్చి 02 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా మండలం బర్కత్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ బర్కత్ పల్లి సర్పంచ్ మెల్కేడి నవ్య రాజు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సర్పంచ్ మరియు పాలకవర్గానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. వార్డు సభ్యులు మొగిలి జంగయ్య, కోడెల సంతోష, గొడుగు అలివేలు శ్రీను, గొడుగు నరసింహ, గొడుగు కొండల్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటయ్య, కేశ మల్ల అనుషకృష్ణ, ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి, మౌనిక లచ్చిరాం నాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్
## దుద్దిల్ల శ్రీపతి రావు జయంతి వేడుకలు



**మెదక్, మార్చి 2 (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,, జడ్పీ సీఈఓ ఎల్లయ్య పాల్గొని, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. .ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్‌గా శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాం జలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన యూనివర్సిటీ నాయకులు

**చేర్యాల (జనంసాక్షి) :** చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ముస్త్యాల అరుణ–బాల నర్సయ్యను పట్టణ కేంద్రంలోని ఆమె నివాసంలో సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు, పీహెచ్‌డీ స్కాలర్లు, విద్యార్థులు శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వారి సేవలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం ఇలాగే కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌డీ స్కాలర్ నిషాంత్, చిరంజీవి, ఎంఎస్ఎఫ్ విద్యార్థులు శ్రీకాంత్, ప్రశాంత్, అవినాష్, రోహన్ పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షణ చేసిన
## జిల్లా పరీక్షల నియంత్రణ కన్వీనర్

**మల్దకల్ మార్చి 2 (జనంసాక్షి):** మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం మొదటి సంవత్సరం మ్యాథ్స్,వృక్ష శాస్త్రం,పొలిటికల్ సైన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ నరసింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్ పరీక్షకు గాను మొత్తంమంది 165 విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 163 మంది హాజరైనట్లు ఇద్దరు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని జిల్లా పరీక్షల నియంత్రణ కమిటీ కన్వీనర్ ఎం.హృదయ రాజు ఫ్లయింగ్ స్క్వాడ్ పద్మ బృందం పరిశీలించి ప్రశాంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం తెలిపారు.

# విద్యుత్ శాఖలో స్పాట్ బిల్లర్స్ ధర్నా, చలో హైదరాబాద్



**నారాయణపేట మార్చి 2 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మీటర్ రీడర్స్ (స్పాట్‌బిల్లర్స్) ఇటీవల సమ్మెకు వెళ్తున్నట్లు సీఎండీలకు వినతి పత్రం అందించారు. ఈ నెల ఒకటి నుండి స్పాట్ బిల్లర్‌లు మీటర్ రీడింగ్ చేయడం లేదు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో ఇందిరా పార్క్ ధర్నాకు నారాయణపేట జిల్లా నుండి సుమారు 200 మంది స్పాట్ బిల్లర్ ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ కు సోమవారం బయలుదేరారు.విద్యుత్ శాఖలో సబ్ స్టేషన్ ఆపరేటర్స్ ను ఏవిధంగా పర్మినెంట్ చేశారో అలాగే తమను సైతం ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని వారి డిమాండ్ చేస్తున్నారు. నారాయణ పేట సర్కిల్ నుండి స్పాట్ బిల్లర్స్ శ్రీకాంత్, మహేష్ గౌడ్, నీలి శేఘ, దినేష్ , సాజూ, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్‌లకు సన్మానం



**సదాశివపేట మార్చి 2 (జనంసాక్షి):** సదాశివపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,పద్మశాలి సంఘం మున్సిపల్ కౌన్సిలర్ లను సన్మానించారు.ఆదివారం సాయంత్రం చేనేత సహకార సంఘం కార్యాలయంలో పద్మశాలి సంఘం -1 అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం ఆధ్వర్యంలో పట్టణ పద్మశాలి సంఘం తరుపున పద్మశాలి కుల సంఘం సభ్యులు మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్ లు ఫణి కృష్ణ ,నాగుల మన్నెమ్మ, బిట్ల నికిత ప్రేమ్, వైద్యం ప్రియాంక పవన్‌లతో పాటు, మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన వైస్ చైర్మన్ రేణుక చిరు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని అన్నారు.పట్టణంలో పద్మశాలి కుల సంఘం భవన నిర్మాణం కోసం ల్యాండ్ అలాట్మెంట్ ( భూమి కేటాయింపు ) కల్పించేందుకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిల సహకారంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఇండ్లు లేని పద్మశాలి సంఘం నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం సంఘం సభ్యులు పద్మశాలి సంఘం అభివృద్ధికి,పేదల సంక్షేమానికి సహకరించాలని కోరారు. పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన వైస్ చైర్మన్ రేణుక చిరు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గుండు సత్యనారాయణ,రాష్ట్ర యువజన అధ్యక్షుడు గంధమల్లె రాజు,ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్, మార్కండే మందిరం చైర్మన్ వెంకన్న,పద్మశాలి సంఘం సభ్యులు గున్నల సత్యం,చిలువారి వెంకన్న, రాములు,యెన్నం మల్లేశం, నాగారం గోపాల్,పోల సిద్ధిరాములు,మాణిక్యం,కృష్ణ,కొంగ ప్రభు, నాగారం పెంటయ్య,మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి

# భూమి పూజ చేసిన సర్పంచ్



**వెల్దండ మార్చి 02 (జనంసాక్షి) :** వెల్దండ మండలం కొట్ర గ్రామంలో సర్పంచ్ శారద చెన్నయ్య సోమవారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 15 లక్షలతో చేపడుతున్న అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణం పనులను ఆమె భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని చెప్పారు. ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అన్నమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్




**సంగారెడ్డి టౌన్ మర్చి 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30% నిధులు కేటాయించాలని విద్యాశాఖ మంత్రిని మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు అనంతరం వినతిపత్రం అందజేశా ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగానికి కావాల్సిన నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి అన్నారు.కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించాలి కానీ గతంలో అరకొర నిధులు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం 2026- 2027 బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.గతంలో రాష్ట్రయ విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘాల మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విశ్వవిద్యాలయలలో ఎన్నికలను రద్దు చేసింది కాబట్టి ఇప్పుడు మరల విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సమావేశాలలో చర్చించి ఎన్నికలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ 8వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి కాబట్టి వాటిని విడుదల చేయాలి.విద్యార్థులు తమ సమస్యలు చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం దారుణమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రినీ నియమించే విధంగా చర్చలు జరపాలని ఈ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్,జిల్లా కమిటీ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి, సోఫియాన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘించిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్‌కు పిర్యాదు చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

**చేర్యాల (జనంసాక్షి):** చేర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకారం కార్యక్రమంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోటోలు లేకుండా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రోటోకాల్ ఉల్లంఘించి ప్లెక్సీ ఏర్పాటు చేసిన చేర్యాల మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి తొత్తుగా మారి ప్రోటోకాల్ నిబంధనలు మర్చిపోయి బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ ను తక్షణమే బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగల దుర్గయ్య,పోతుగంటి ప్రసాద్,కొమ్ము రాజేశ్వరి, మహమ్మద్ షరీఫా బేగం ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# నంది అవార్డు అందుకున్న కత్తుల నర్మద

- బ్యూటీషన్ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నర్మద
- నాడు సైమా, నేడు నంది అవార్డు
- కష్టపడి పని చేస్తేనే ఏదైనా గుర్తింపు
- నంది అవార్డు గ్రహీత కత్తుల నర్మద



**చేర్యాల (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బ్యూటిషన్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కత్తుల నర్మద నంది అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని బీర్ల మందిరంలోని భాస్కరాచార్య ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటు చేసిన నంది అవార్డుల ప్రధానోత్సవంలో సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా కత్తుల నర్మద బ్యూటిషన్ రంగంలో నంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కత్తుల నర్మద మాట్లాడుతూ... ఏ రంగంలో అయినా పట్టుదలతో సమయస్ఫూర్తితోకష్టపడి పని చేస్తేనే గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కష్టపడి నేర్చుకొని పని చేస్తున్నానని తెలిపారు. మనకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని కష్టాన్ని ఇష్టపడి పని చేస్తే ఏ రంగంలో అయినా ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. బ్యూటిషన్ రంగంలో తనను గుర్తించి, ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో నంది అవార్డు ఇచ్చి ప్రోత్సహించిన శైలజ రెడ్డి, మౌనిక లకు ధన్యవాదాలు తెలిపారు.

## 50 సంవత్సరాల

# తర్వాత కలుసుకున్న మిత్రులు

**నాగర్ కర్నూల్, మార్చి 2 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1974ఉ76 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకొని గెట్‌టుగెదర్ నిర్వహించారు. చాలా కాలం తరువాత కలుసుకోవడంతో వారు ఆనందంతో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంబరపడిపోయారు. సుమారు ఐదు దశాబ్దాల తరువాత మిత్రులు కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆ కాలంలో దాదాపు 120 మంది ఉన్న బ్యాచ్‌లో ప్రస్తుతం 30 మంది మాత్రమే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగిలిన సహచరులను కూడా వచ్చే రెండు సంవత్సరాల్లో సంప్రదించి అందరినీ కలుపుకొని పెద్ద స్థాయిలో రీయూనియన్ సమావేశం నిర్వహించాలని వారు నిర్ణయించుకున్నారు.



# భక్తి మార్గమే శాంతికి మార్గం





**ఆకట్టుకున్న మహిళల, కోలాటాలు**

**రాయికోడ్, న్యాల్కల్ (జనంసాక్షి):** భక్తి మార్గము మనసుకు ప్రశాంతతను ఇచ్చే పవిత్రమైన మార్గమని, దైవస్మరణ, దైవ జపం, ధ్యానం వంటి ఆధ్యాత్మిక ఆచరణలు మనలోని ఆందోళనలను తగ్గించి మనశ్శాంతిని కలిగిస్తాయని, భక్తి మార్గంలో నడిచే వారు ద్వేషం, అహంకారం దూరం చేసుకొని ప్రేమ, సహనం, క్షమ వంటి గుణాలను పెంపొందించుకుంటారు. అందుకే భక్తి మార్గమే నిజమైన శాంతి మార్గమని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్రఉపల్లకి సేవ రథయాత్ర 5వ రోజు సోమవారం ఉదయం 6 గంటలకు మహబత్‌పూర్ నుంచి రాయికోడ్ క్రాస్ రోడ్, శంశోద్దీన్‌పూర్, న్యాల్ కల్, మిర్జాపూర్, ముంగి, రుక్మాపూర్ గ్రామాల మీదుగా రాత్రికి హద్నూర్ దత్తగిరి ఆశ్రమానికి చేరుకుంది. మధ్యాహ్నం ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమం వద్ద భక్తులు విరామం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు ముంగి ఆశ్రమం నుంచి బయలుదేరి రుక్మాపూర్ మీదుగా హద్నూర్ చేరుకుంది. గ్రామంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిండు కలశాలతో భజన సంకీర్తనలతో ఘనంగా స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హద్నూర్, రాయికోడ్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. న్యాల్ కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది భక్తులకు ప్రథమ చికిత్స మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజశ్రీ నందిని మాత, విశ్వగిరి మహారాజ్, రాజశేఖర్ గౌడ్, విట్టల్, రవి, రామ్ రెడ్డి, మల్లయ్య, ఎం. రాజ్‌కుమార్, బి.విజయ్‌కుమార్, విట్టల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంగారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### జిల్లా పోలీసు కార్యాలయంలో

# అదనపు ఎస్పీ మహేందర్ 61వ జన్మదిన వేడుకలు



**మెదక్, (జనంసాక్షి):** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ సందేపోగు మహేందర్ 61వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సేవా ప్రస్థానంలో నిజాయితీ, క్రమశిక్షణ, మానవీయ విలువలతో విధులు నిర్వహిస్తూ శాఖలో మంచి పేరు సంపాదించుకున్న అధికారిగా ఆయనను పలువురు అభినందించారు. జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు గ్రామానికి చెందిన మహేందర్ 02-03-1965 న జన్మించారు. మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీలో 1987 – 1989 మధ్య ఎంఏ హిస్టరీ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని పలు సర్టిఫికెట్లు పొందారు. 1989 జనవరి 16న ఎస్సైగా పోలీస్ శాఖలో అడుగుపెట్టి, అనంతపూర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పూర్తి చేశారు. అనంతరం కరీంనగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వహించారు. 2005 ఆగస్టు 4న సిఐగా ప్రమోషన్ పొంది కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో సమర్థవంతంగా పనిచేశారు. 2014 జూలై 21న డీఎస్పీ/ఏసిపిగా పదోన్నతి పొంది, మామునూర్ ఏసిపిగా, సీఐడి కరీంనగర్ డీఎస్పీగా, హుస్నా బాద్ ఏసిపిగా దీర్ఘకాలంగా సేవలందించారు. హుస్నా బాద్ డివిజన్‌లో ప్రజల మన్న నలు పొందిన అధికారిగా గుర్తింపు పొందారు. 2021 ఏప్రిల్ 21న అదనపు ఎస్పీ/ అడిషనల్ డీసీపీగా ప్రమోషన్ పొంది, సిద్ధిపేట పోలీస్ కమిష నరేట్‌లో అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా విజయవంతంగా విధులు నిర్వహించారు. 2023 ఆగస్టు 2న మెదక్ జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. సుదీర్ఘ సేవలో భాగంగా 2010లో సేవా పథకం, 2018లో ఉత్తమ సేవా అవార్డు, 2025 జూన్ 1న మహోన్నత సేవ పథకం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వరించాయి. అంతేకా కుండా తన సేవా కాలంలో సుమారు 100కి పైగా రివార్డులు, అవార్డులు అందుకున్నారు. విధి నిర్వహణలో సౌమ్యత, నీతి నిజాయితీలు, మానవీయ దృక్పథంతో పనిచేస్తూ డిపార్ట్‌మెంట్‌లో నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న మహేందర్ సేవలు ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# సీఎం కప్ - 2025లో మెరిసిన సంగారెడ్డి ఈతగాళ్లు

- **రెహమాన్ – ఉజైంకు రజత, కాంస్య పతకాలు**
- **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాల ప్రదానం**



**సంగారెడ్డి, టౌన్ మార్చి 2 (జనంసాక్షి):** రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో సంగారెడ్డి జిల్లా విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విశిష్ట విజయాలు సాధించారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెండవ ఎడిషన్ సీఎం కప్‌ఉ2025 స్విమ్మింగ్ పోటీలలో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్, ఉజైర్ పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్లోకా శ్రీవాణి హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ముహమ్మద్ అబ్దుర్ రహమాన్ సిద్ధిఖ్ (గ్రూప్‌ఉ2 విభాగం లో 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే కరుణ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ఉజైర్ (గ్రూప్‌ఉ3 విభాగంలో బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో రజత పతకం, ఫ్లై ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి ద్విగుణ విజయాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య విజేతలను అభినందిస్తూ వారి చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడం సీఎం కప్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి క్రీడాకారులను అభినందిస్తూ, క్రమబద్ధమైన సాధనతో ముందుముందు జాతీయ స్థాయిలోనూ రాణించాలని సూచించారు. కఠినమైన పోటీ వాతావరణంలో శ్రద్ధ, పట్టుదలతో పోటీపడి ఈ విజయాలను అందుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ్ శేషు కుమార్ కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఇతర జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవాడికి పక్కా ఇల్లు ఖాయం

### సర్పంచ్ అయ్యగారి యాదగిరి



**శివ్వంపేట (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగిస్తుందని సర్పంచ్ అయ్యగారి యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం శివ్వంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మొదటి విడత లోనే 33 కేటాయించగా ఇప్పటికి 17 ఇండ్లను పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి చేసుకోగా మిగతా ఇందిరమ్మ ఇండ్లు వివిధ స్థాయిల నిర్మాణ దశలో ఉన్నాయి. సోమవారం సర్పంచ్ అయ్యగారి యాదగిరి, ఉప సర్పంచ్ అయ్యగారి ప్రశాంత్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ పాలకమండలితో కలిసి గ్రామానికి చెందిన సోమలక్ష్మి సాయిబాబా ఇంటినీ గృహప్రవేశం చేసి ఇందిరమ్మ ఇల్లును లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు పక్క ఇండ్లు ఖాయమని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్ అంటేనే గ్రామాల అభివృద్ధి అన్నారు. అల్లుడు వస్తే ఎక్కడ పండుకుంటాడని బాతకాన్ని కొట్టిన పోశెట్టి ఇప్పుడు ఎక్కడికిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పానగారి వెంకటేష్, వార్డు సభ్యులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవగిరి మహారాజ్ క్రికెట్ టోర్నీ విజేతకు రూ:51000 అందజేత



**న్యాల్ కల్, మార్చి 2, (జనంసాక్షి) :** శ్రీ దేవగిరి మహారాజ్ క్రికెట్ టోర్నీ ఫైనల్ విజేతగా కర్ణాటక రాష్ట్రం, బీదర్ ప్రాంతంలోని ధన్నూర్ తండాకు చెందిన క్రికెట్ క్రీడాకారులు విజయం సాధించి రూ:51000 నగదుతో పాటు ట్రోఫీని అందుకున్నారు. మండలంలోని ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ దేవగిరి మహారాజ్ నామ కరణంతో గత దశాబ్దకాలానికి పైగా నిర్వాహకులు క్రికెట్ పోటీలు కొనసాగిస్తున్నారు. తాజాగా ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన పోటీలకు వివిధ ప్రాంతాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు 30 జట్లు పోటీ పడ్డారు. దాదాపు పాతిక రోజులుగా జరిగిన పోటీల్లో.. సోమవారం ఉదయం తుదిపోటీలను నిర్వహించారు. నిర్వహించిన ఫైనల్ పోటీలో కర్ణాటక ప్రాంతం ధన్నూర్ తండాకు చెందిన క్రికెట్ క్రీడాకారులు విజయం సాధించి రూ:51000 నగదుతో పాటు ట్రోఫీని అందుకున్నారు. రెండవ స్థానంలో న్యాల్ కల్ మండలం, ముంగి తాండకు చెందిన క్రీడాకారులకు రూ:25000 నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. తొలి విజేతకు చిన్న హైదరాబాద్ కు చెందిన క్రీడాభిమాని శ్రీనివాస్ రూ:51000, రెండవ స్థానం నిలిచిన విజేతకు న్యాల్ కల్ మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి రూ:25000 నగదును అందజేశారు. క్రికెట్ నిర్వహణ కోసం కానిస్టేబుల్ రమేష్ రూ:10000 నవదును అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ

# తీవ్ర గాయాలు,ఆసుపత్రికి తరలింపు

**కల్వకుర్తిరూరల్, మార్చ్02, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం లోని మార్చాలా గెట్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే టీవీఎస్ వాహనంపై కల్వకుర్తి నుం చి మార్చాల గ్రామంలోకి వెళుతున్న సమయంలో వేగంగా వచ్చిన డిసిఎంని ఢీకొట్టింది. గమనించిన స్థానికులు 108కు సమా చారం అందించారు. వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. వారిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి

- ప్రజావాణి వినతుల వెల్లువ
- మండల స్థాయిలో ప్రజావాణి యధాతథం.
- వివిధ సమస్యలపై 74 దరఖాస్తులు స్వీకరణ
- అధికారుల సమీక్షలో శాఖల పనితీరు మరింత మెరుగుపడే దిశగా దిశా నిర్దేశం
- అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 2 (జనంసాక్షి):** ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని, మండల స్థాయిలో ప్రజావాణి యధాత ధంగా కొనసాగుతుందని, శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్య టించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి, అనంతరం అధికారులతో శాఖల వారీగా పనితీరుపై సమీక్షించారు. ముందుగా ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవించు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని ప్రతి సోమవారం ప్రజల సమస్యలపై ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో ప్రజావాణి యధాతధంగా కొనసాగుతుందని ప్రజలు అందించిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కార దిశగా కృషి చేయాలని ఆదేశించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, వివిధ అంశాలపై ప్రజలునుడి 74 దరఖాస్తుల సమర్పించారని తెలిపారు. ప్రజలు అందించిన దరఖాస్తులపై అర్హత మేరకు పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరుపై చర్చించారు. చిత్తశుద్ధితో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు. ప్రత్యేక చొరవ చూపాలని దిశా నిర్దేశం చేశారు.



ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ యూనస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హెూలీ పండగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

- ప్రశాంత వాతావరణంలో కుటుంబ సమేతంగా హెూలీ జరుపుకోవాలి
- హెూలీ పండగ సందర్భంగా ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు
- మెదక్ జిల్లా ఎస్పీ . శ్రీనివాస రావు

**మెదక్, మార్చి 2 (జనంసాక్షి):** సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ, మెదక్ జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా సంతోషంగా హెూలీ పండగను జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపి జరిమానాలకు, రోడ్డు ప్రమాదాలకు కారకులై జైలు పాలుకావద్దని హెచ్చరించారు. హెూలీ పండగ వేళ మన తోటి అడపడుచుల పట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని, పండగ పేరుతో అనవసరంగా కొత్త చిక్కులు కొని తెచ్చుకోవద్దని సూచించారు.గొడవలకు, అల్లర్లకు పాల్పడితే అస్సలు ఉపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. గతంలో పండగ వేళ మద్యం మత్తులో చెరువులు, కుంటాల వద్ద స్నానాలకు వెళ్లి ప్రమాదాలకు గురై అనేక కుటుంబాలకు విషాదాన్ని మిగిల్చిన ఘటనలను గుర్తు చేశారు. మద్యం మత్తులో ఎవరూ కూడా చెరువులు, కుంటాల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. చిన్న పిల్లలు తప్పనిసరిగా తల్లిదండ్రుల సమక్షంలోనే స్నానాలకు వెళ్లాలని, అతి ఉత్సాహంతో ప్రమాదాలకు గురి కాకూడదని అన్నారు. పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా దృష్టి పెట్టాలని, పిల్లల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని తెలిపారు. మన ఆనందం శాశ్వతంగా ఉండాలి. కానీ క్షణిక ఆనందం కోసం హెూలీ పండగ వేళ చేసిన తప్పులు, జరిగిన ప్రమాదాలు లేదా మన అజాగ్రత్త వల్ల ఇతరులు ప్రమాదాలకు గురైతే, ఆ పండగ మొత్తం కుటుంబానికి చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. ఈ హెూలీ పండగ ప్రతి ఒక్కరి జీవితాన్ని రంగులమయం చేయాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ మరోసారి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.



### కళ్యాణం.. కమనీయం

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

**కొల్చారం, మార్చి 2 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ వేడుకలు సోమవారం కమనీయంగా జరిగాయి. పైతర గ్రామంలోని అతి పురాతనమైన మల్లికార్జున స్వామి దేవాలయంలో కొలువుదీరిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ వేడుకలు మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో శివపార్వతుల కళ్యాణం గ్రామస్తుల సమక్షంలో కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలకు రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి హాజరై మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన, శివునికి పాలాభిషేకం, హెూమం నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా శివపార్వతులను హనుమాన్ మందిరం నుంచి కళ్యాణ వేదిక పైకి డబ్బు సప్పుల మధ్య ఎదుర్కోలుగా తీసుకువచ్చి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఇందులో భాగంగా వధువు తరఫున కళ్యాణ వేదికపై గ్రామానికి చెందిన ఇల్లు గారి రామకృష్ణారెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, శ్వేత దంపతులు కూర్చోగా వరుడు తరఫున గ్రామ సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి, దివ్య దంపతులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు కనీ విని ఎరుగని రీతిలో ఆలయ అలంకరణ, రథోత్సవం అలంకరణ, శివపార్వతుల



కళ్యాణ వేడుకలను ఉంగరంగ వైభవంగా గ్రామస్తుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పాటు ఇతర గ్రామాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలిరావడం సంతోషకరంగా ఉందన్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భాను ప్రకాష్ రెడ్డి, ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుమ్మరి శివకుమార్, సభ్యులు మాడబోయిన మల్లేశం, కుమ్మరి భూమయ్య, శేఖర్, రాజు, బోయిని నర్సింలు, శ్రీకాంత్ గౌడ్, సంతు, సాయిలు, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మురళి గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా వచ్చి ఫిర్యాదులను అందజేయాలి

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 2 (జనంసాక్షి):** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిరోజు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని... ప్రజలు నిర్భయంగా వచ్చి తమ ఫిర్యాదులను అందజేయాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని ప్రజలను కోరారు. ప్రజావాణి కార్యక్ర మం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.



# కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన కౌన్సిలర్ మహేశ్వరి వెంకన్న గౌడ్

**అయిజ (జనంసాక్షి) :** ప్రజావాణిలో తుపత్రాల గ్రామం లో సమస్యలపై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన 6వ వార్డు కౌన్సిలర్. అయిజ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి వెంకన్న గౌడ్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టంకి మొక్కను అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం తన వార్డులోని తుపత్రాల గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. తుపత్రాల అంగన్వాడీ కేంద్రం పక్కనే అతి పురాతనమైన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి, సిమెంట్ పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఇది ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉన్నందున, చిన్నారుల ప్రాణాలకు ముప్పు కలగకముందే తక్షణమే కూల్చివేయాలని కోరారు. పాఠశాల వంటగది నిర్మాణం, స్థానిక యూపీఎస్ పాఠశాల విద్యార్థుల సౌక ర్యార్థం, పాఠశాల ఆవరణలోనే సురక్షితమైన , నీటి వసతి కలిగిన నూతన వంటగదిని నిర్మించాలని విన్నవించారు. ప్రస్తుతం ఉన్న వంటగది దూరంగా ఉండి, తలుపులు లేక జంతువుల



తాకిడితో అపరిశుభ్రంగా మారుతోందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ విజ్ఞప్తిపై సానుకూల ంగా స్పందించిన జిల్లా కలెక్టర్. ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంక్ పై సమగ్ర విచారణ జరిపి, దానిని తక్షణమే కూల్చివేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి బుడ్డన్న, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు తుపత్రాల వీరేష్, వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పిర్యాదులపై స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలి, బిఎస్ఎఫ్

**ప్రజావాణిలొ వివిధ సమస్యలపై బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబు**

**నాగర్ కర్నూల్, మార్చి 2 (జనంసాక్షి):** అదనపు కలెక్టర్ దేవ సహాయం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విద్యాసంవసరం ప్రారంభంలో ఒక ప్రైవేట్ పాఠశాలపై నాగర్ కర్నూల్ వీజూా, ఐజూా కి పిర్యాదు చేసినా నేటికీ ఎలాంటి స్పందన లేదని, ఒక్క ప్రయివేట్ పాఠశాలను కూడా తనిఖీ చేసిన దాఖలాలు లెవన్నారు. తక్షణమే స్పందించి విద్యాధికారులపై చర్య తీసుకోవాలని, అలాగే జిల్లాలోని ఎస్సి, బిసి, ఎస్టి వసతి గృహాలలో అధికారులు విధుల పట్ల నిర్లక్షంగా ఉన్నారని, కొందరు విద్యార్థులకు అందుబాటులో ఉండటం లేదని, రాత్రి వేళలో వాచ్ మెన్ లు విధులలో ఉండకపోవడంతో విద్యార్థులు అర్ధరాత్రి వేళలలో బయట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల ఆహార పట్టికలు లేవని, ఉన్న చోట అవి అమలవటం లేదని వాపోయారు. పై అన్ని సమస్యలపై తక్షణమే స్పందించి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థి నాయకులు కురుమూర్తి, రమేష్, బన్నీ పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ఆన్లైన్ లో మండల తహాశీల్దార్,ఎం.పి.డి.ఓ లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కు కలెక్టర్ ఆదేశాలు
- ప్రజావాణి లో దరఖాస్తులు 148 స్వీకరణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరిస్తూ వారు చెప్పిన సమస్యలు సావధానంగా విని సమస్యల పరిష్కారం కు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మండల తహాశీల్దార్ లు,ఎం. పి.డి.ఓ లతో సంబంధిత మండల సమస్యలు ఫిర్యాదులు స్వీకరించి వారితో ఆన్లైన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహాశీల్దార్ ,ఎం.పి.డి ఓ, ఎం.పి.ఓ సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం కు హాజరై ప్రజల సమస్యలు పరిష్కారం కు చొరవ చూపాలని సూచించారు. మిడ్జిల్ మండల తహాశీల్దార్ ,ఎం.పి.డి.ఓ లతో మాట్లాడి పాఠశాల ఆక్రమణ,పెన్షన్ సంబంధించిన సమస్యలు పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు వివయో వృద్ధులు తమ కుమారుడు నిరాదరణ కు గురైన వారు ఫిర్యాదులపై ఆర్.డి.ఓ కు ఆదేశాలు జారీ చేశారు. ల్యాండ్ సర్వే,రెవిన్యూ, గృహ నిర్మాణం,వ ృద్ధాప్య పెన్షన్ లు,మున్సిపాలిటీ,పంచాయతీ,ఇతర శాఖల సంబంధించిన వివిధ సమస్యలపై 148అంది ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదులు అంద చేశారు.ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సి.ఎం.ప్రజావాణి,ప్రజావాణి లో వచ్చిన




పెండింగ్ లో నున్న ఫిర్యాదులు వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు జిల్లా అధికారులు తమకు కేటాయించిన గురుకులాలు, హాస్టల్ లు పిబ్రవరి మాసం కు సంబంధించి తనిఖీ లు పూర్తి చేయాలని ఆయా అధికారులకు సూచించారు.సమావేశంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.పి.,రెవెన్యూ అధనపు కలెక్టర్,అధికారులు నూతన కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను కలెక్టర్ కార్యాలయంలో ఎస్.పి. డి.జానకి,రెవెన్యూ అధనపు కలెక్టర్ హరిప్రియ ,ఆర్.డి.ఓ నవీన్,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి అధికారిని సునీత,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. క ృష్ణ,జిల్లా సాధారణ ఆసుపత్రి సూపరిండెంట్ డా.రంగా అజ్మీరా, బి.సి.సంక్షేమ శాఖ అధికారిని ఇందిర,మత్స్యయ శాఖ అధికారిని రాధా రోహిణి,ఎల్.డి.ఎం. చంద్ర శేఖర్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది. తదితరులు కలిసి మొక్క పుష్పగుచ్చం లు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు

### గుట్కా ప్యాకెట్ వాహనాన్ని

# పట్టుకున్న పోలీసులు సిబ్బంది



**మాగనూర్ (జనంసాక్షి):** మాగనూరు పోలీస్ వారు నమ్మదగిన సమాచారం మేరకు ఈరోజు వడ్వాట్ గ్రామంలో కిరణం షాప్ గుట్కా ప్యాకెట్లను సరఫరా చేస్తుండగా ఆ గ్రామానికి సమాచారం మేరకు ఆ గ్రామానికి పోలీసులు వెళ్ళగా అక్కడ ఒక మారుతి సుజుకి ఈకో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఉన్న ఒక వ్యక్తి పెరూ ఆండీలా నవీన్ తండ్రి ప్రకాష్ వయస్:23 సంవత్సరాలు కర్నె గ్రామం మక్తల్ మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించబడిన గుట్కాలను ఆయా గ్రామాలకు ఎలాంటి ఇలాంటి పర్మిషన్ లేకుండా అధిక డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో సప్లై చేస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు. అట్టి వాహనాన్ని తనిఖీ చేసి చూడగా అందులో వివాన్ టొబాకో గుట్కాలు విమల పాన్ మసాలా మొత్తం వాటి విలువ 5370 రూపాయలుగా ఉన్నది. వెంటనే మరియు అట్టి వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

# యాదవులంటే కాంగ్రెస్‌కు అంత చిన్నచూపా

### యాదవ సంఘం నేత వెంకట నరసయ్య యాదవ్



**జడ్చర్ల, మార్చి 2 (జనంసాక్షి):** యాదవులంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు అంత చిన్నచూపు అని యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట నరసయ్య యాదవ్ ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం తరపున నిరసన తెలిపి అరెస్ట్ అయిన జడ్చర్ల పట్టణానికి చెందిన నరసింహ యాదవ్ కుటుంబాన్ని సోమ వారం యాదవ సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ కులస్తులు లేని రాజకీయాలు లేవని, ప్రతి పోరాటంలో తమ వారు ఉంటారని నరసింహ యాదవ్ నిరూపించారని అన్నారు. దాదాపు పది రోజుల క్రితం జరిగిన నిరసన కార్యక్రమంలో నరసింహ అరెస్ట్ అయితే, ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీసం వారి కుటుంబాన్ని పరామర్శించకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. రాహుల్ గాంధీ సైతం జడ్చర్లకు వస్తానని చెప్పడం జరిగిందని, అయితే కొన్ని గంటల్లోనే ఆ పర్యటన రద్దు అయినట్లు వార్తలు రావడం చూస్తే ఎవరో తప్పుదోవ పట్టించి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకులు కానీ, స్థానిక ఎమ్మెల్యే కానీ ఎందుకు ఇంకా ఈ కుటుంబానికి ధైర్యం చెప్పలేదని ప్రశ్నించారు. ఇదే రెడ్లకో లేదా మరే ఇతర కులస్తులకో జరిగి ఉంటే ఇలాగే మౌనంగా ఉంటారా అని నిలదీశారు. బీసీలను కేవలం పార్టీ జెండాలు మోసే వారిగా చూస్తున్నారని, ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కోతుల బెడద కోసం సరికొత్త ఎలుగుబంటి ప్రయోగం

**కోహెడ మార్చి 02 ( జనంసాక్షి ):** కోతుల బెడద నుండి తప్పించుకోవడానికి సరికొత్త ప్రయోగం ద్వారా మండలం లోని నకెరకొమ్ముల గ్రామంలో సర్పంచ్ బుర్ర కళ్యాణి - మహేష్ ఆధ్వర్యంలో ఎలుగుబంటి వేషం వేసి కోతులను భయ పెడుతూ ఊరిలో నుండి బయటకు వెళ్లేలా చేసి ప్రజల ఇబ్బందులను గ్రహించి ఈ ప్రయత్నం ద్వారా కోతులు ఊరి బయటకు వెళ్లగొట్టి ప్రజల భాదలు కొంత మేర ఉపశమనం కలిగిస్తున్నారు.



# నకాశీలో శిక్షణ పొందిన గీతం

### యూనివర్సిటీ విద్యార్థులు



**చేర్యాల (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోనే చేర్యాల నకాశీ పెయింటింగ్ రంగానికి ఎంతో గుర్తింపు కలిగి ఉంది. గత కొద్ది రోజులుగా 50 మంది గీతం యూనివర్సిటీ ఆర్ట్స్ విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందారు. నకాసి పెయింటింగ్ రంగంలో భారత దేశంలో మంచి గుర్తింపు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగుల వెంకటేశం, నాగుల వరలక్ష్మి, నాగిళ్ల గణేష్, చింటూ, కొండ నరేందర్, గీతం యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు, మార్కండేయ నగర్ వాసులు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకేజీ హెూటల్ దగ్ధం

**మల్దకల్ మార్చి 2 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూరు గ్రామంలో సోమవారంగ్యాస్ లికేజ్ కావడంతో ఉప్పరి ఈదన్న హెూటల్ లోమంటలు వ్యాపించి పూర్తిగాగుడిసె కాలిపోయింది.గద్వాల్ నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు పూర్తిగా అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది.గ్రామసర్పంచ్,ఉప సర్పంచ్,గ్రామ అధికారులు వెళ్లి హెూటల్ ను పరిశీలించి బాధితులకు ఎలాంటి సహాయం చేయలేకపోయారు. హెూటల్ యజమానురాలుకు స్వల్ప గాయాలతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.హెూటల్లో ఉన్న సామాన్లు పూర్తిగా కాలిపోవడంతో దాదాపు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం ఉండవచ్చని గ్రామస్తులు అంటున్నారు.



# మెరుగైన ఫలితాలు సాధించాలి



**చిన్నశంకరంపేట (జనంసాక్షి):** నిరంతరం మెరుగైన ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ అన్నారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎస్టీయు సంగం తరపున మండల విద్యాధికారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దీప్లా రాథోడ్ మాట్లాడుతూ నిరంతరం అన్ని పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సతీష్,కోశాధికారి శివ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పోచయ్య, శివప్రసాద్,జిల్లా బాధ్యులు,మండల బాధ్యులు శివ నాగరాజు,వేణు మాధవ్,శ్రీకాంత్,సమియుద్దిన్, వినయ్ ,హనుమంతు, సంతోష్, బాలరాజు, రతన్,బాలరాజు,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### టిజీవో ఆధ్వర్యంలో

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ శుభాకాంక్షలు

**మెదక్, మార్చి 2 (జనంసాక్షి):** నూతన జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్ వారిని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సకాలంలో సేవలు అందజేసి మెదక్ జిల్లాను అగ్రస్థానం లో నిలుస్తామని నిలుపుతామని కలెక్టర్ కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మెదక్ జిల్లా ప్రెసిడెంట్ విట్టల్ సెక్రటరీ నాగభూషణం , ట్రెజస్ శ్రీనివాస్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ,నాగరాజు బాల నరసయ్య యాదగిరి సాయిలు మరియు రామచంద్ర రాజు స్వరూప రాథోడ్ మధులత వేణు ఎల్లయ్య అందరు కూడా పాల్గొన్నారు.



# హాలియా మున్సిపల్ ప్రజలకు చైర్మన్ చింతల చంద్రారెడ్డి హోలీ శుభాకాంక్షలు



**హాలియా, మార్చి 2 (జనంసాక్షి) :** రంగుల పండుగ హోలీ సందర్భంగా హాలియా మున్సిపల్ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని పెంపొందించే మహత్తర వేడుక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాలియా పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, కాలువల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుదల వంటి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. పట్టణాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హోలీ పండుగను అందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, పరస్పర ప్రేమాభిమానాలతో ముందుకు సాగాలని చింతల చంద్రారెడ్డి ఆకాంక్షించారు.

# సమాచార హక్కు చట్టం బోర్డు ఏదీ..?

## ఏర్పాటు చేయని పంచాయతీ కార్యదర్శి




**మాగనూర్ (జనంసాక్షి) :** సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయని పంచాయతీ కార్యదర్శి మొద్దు నిద్రలో అధికారులు బగ్గుమంటున్నా కెవి నరసింహ సమాచార హక్కు చట్టం కార్యకర్త కొల్పూర్ గ్రామం మగనూరు మండలం నారాయణ పేట జిల్లాలోని కొల్పూర్ గ్రామ పంచాయతిలో గత కొన్ని నెలలుగా సమాచార హక్కు చట్టం 2005 బోర్డ లేకపోవడం విడ్డురం సమాచార హక్కు చట్టం 2005 బోర్డు లేక పంచాయతీ అధికారులు ఎవరు వారి పై అధికారి ఎవరో తెలియక ప్రజలు నానా రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు కనీసం పంచాయతీ కార్యదర్శి ఫోన్ నంబర్ లేక ప్రజలు అనేక సార్లు పంచాయతీకి రావడం తిరిగి ఎల్లిపోవడం జరుగుతుంది. అలాగని పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు చెప్పిన కార్యదర్శి పేడ చెవినా పెడుతున్నట్టు కనబడుతుంది అన్నారు. కార్యదర్శి కావాలనే బోర్డును ఏర్పాటు చేయలేకపోన్నాడు అని ప్రజలు అనుకుంటున్నారు. కార్యదర్శి కి చట్టం అంటే ఎందుకు అంత నిర్లక్ష్యం అని ప్రజలు వాపోతున్నారు. నిర్లక్ష్యం చేసి చట్టాన్ని తుంగలో తొక్కే ఆలోచనలో ఉన్నట్టు కార్యదర్శి చేసే తీరు చుస్తే కనబడుతుంది కాబట్టి చట్టాన్ని నిర్లక్ష్యం చేసే ఇలాంటి కార్యదర్శిలకు పై అధికారులు చట్టాల పై అవగాహన కల్పిచాలి అని లేకుంటే విధుల నుండి తొలగిస్తే బాగుంటుంది అని గ్రామ ప్రజలు అలాగే కెవి నరసింహ సమాచార హక్కు చట్టం 2005 కార్యకర్త ఎంజెపివిసి మహాత్మా జ్యోతిబా పూలె వారధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కె.వి నరసింహ కోరుతున్నారు.

# సినీ విరోష్ రిసెప్షన్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తిరూరల్,మార్చ్ 02 (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రెడ్డి సినీహీరో విజయ్ దేవరకొండ రష్మిక మందాన రిసెప్షన్ ఫంక్షన్‌లో పాల్గొన్నారు. బల్మూర్ మండలంలోని తుమ్మన్ పేట గ్రామంలో విజయ్ దేవరకొండ రష్మిక రిసెప్షన్‌తో పాటు సోమవారం ఎంతో వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు పాల్గొని విజయ్ దేవరకొండ దంపతులను ఆశీర్వదించారు.

# కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ తహేర్



**అయిజ (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషాని జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ అయిజ పట్టణానికి చెందిన ఎండి తహేర్, శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యనిర్వాహక సభ్యులు అందరూ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల మొక్కను ఇస్తూ ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న కార్యక్రమాలకు, ప్రజలకు, మరియు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్ క్యాంపులకు, సోషల్ ఆక్టివిటీస్ కార్యక్రమాలకు మీ యొక్క సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, స్పందిస్తూ మీరు రెడ్ క్రాస్ ద్వారా చేస్తున్నటువంటి సమాజ సేవకు ఉపయోగపడే కార్యక్రమాలన్నింటికీ మా యొక్క సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు జి.రమేష్, జిల్లా కోశాధికారి గట్టు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు గడువు పెంపు




**పెబ్బేరు మార్చి 2 (జనంసాక్షి) :** పెబ్బేరు మోడల్ స్కూల్ ప్రవేశాలకు గడువును మార్చి 10వ తేదీ వరకు పెంచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ తెలిపారు. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాలకు అర్హులైన స్థానికులై ఉండాలని, కోరారు. గత ఫిబ్రవరి 28వ తేదీ వరకే చివరిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం మరో 10 రోజులపాటు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఆరవ తరగతిలో 100 సీట్లు ఉంటాయని, మిగతా తరగతిలో ఖాళీలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని ఏమైనా సందేహాలు ఉంటే పాఠశాలలు సంప్రదించాలని, ప్రధాన చార్యులు నరేష్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిశీలించిన ఏఈ



**రాజాపూర్, మార్చి 2(జనంసాక్షి) :** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ సరఫరా జరిగే ట్రాన్స్‌ఫార్మర్ గత వారం రోజులుగా, ఫీజు కాలిపోయి విద్యుత్ సరఫరా లేక పంటలకు నీరు అందడంలేదని రైతులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావడంతో, సోమవారం రాజాపూర్ ఏఈ వెంకటేష్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిశీలించగా, బోరు మోటర్లను మొత్తం పరిశీలించాలని, బోరు బాడిషాక్ తో ట్రాన్స్‌ఫార్మర్ సమస్య వస్తుందని బోరుమోటర్లను పరిశీలించి, బాడీ షాక్ వస్తున్న బోరు మోటరును గుర్తించి బాగుచేసుకోవాలని రైతులకు ఏడిఈ నవీన్ కుమార్ తెలిపారు. రైతులు రెండు 25కేవి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉండటంతో స్టాటర్లు కాలిపోతాయని, రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా ఇవ్వాలని విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

# ఆల్ ఇండియా సర్వీసెస్ పోటీలకు ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయుడు



**వెల్దండ, మార్చి 02 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అండ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన నేనావత్ జాను ఎంపికైనట్లు తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోచ్ వసంత్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 నుంచి 8 వరకు చండీగఢ్ లో జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆయన పాల్గొననున్నారు. ఆయన ఎంపిక పట్ల జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అభినందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాసేవకు తగిన గుర్తింపు

## కనగండ్ల శ్రీనివాస్‌కు గోల్డెన్ నంది అవార్డు



**కోహెడ మార్చి 02 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలలో భాగంగా ఇటీవల పేద, మధ్య తరగతి ప్రజల సౌకర్యం కోసం మండలం లోని వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన సందర్భంగా పేద, మధ్యతరగతి ప్రజల కి అందుబాటులో విశిష్ట వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను గోల్డెన్ నంది అవార్డ్ ను హాస్పిటల్ మేనేజ్మెంట్ కనగండ్ల శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా కోహెడ పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, నాణ్యమైన వైద్య సేవలు అతి తక్కువ ఖర్చు తో అందిస్తున్నందుకు గాను నాకు బెస్ట్ సోషల్ సర్వీస్ కేటగిరీ లో ఈ అవార్డ్ రావటం ఎంతో ఆనందంగా ఉంది అని, ఈ అవార్డ్ కోసం నన్ను ఎంపిక చేసిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆర్గనైజర్ శిరీష రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాహుల్ గాంధీని కుటుంబ సభ్యులతో కలిసిన ఆంజనేయులు గౌడ్




**నర్సాపూర్ (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ నిర్వహించారు అయితే సోమవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కాంగ్రెస్ అధినేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం తోపాటు భవిష్యత్ కార్యక్రమాల గురించి రాహుల్ గాంధీ తనకు సూచించినట్లు తెలిపారు.

# భాజాసే ఇండియాలో పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

### హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల ద్వారా నియామకాలకు ఆహ్వానం
### భాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళీకృష్ణ




**నర్సాపూర్ (జనంసాక్షి) :** భాజా సే ఇండియా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు విరివిగా కల్పిస్తామని.బాజా సే ఇండియాలో పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగాల కోసం హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల ద్వారా నియామకాలు జరుగుతాయని బా జాజ్ సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. సోమవారం ఏం బాజా సే ఇండియా 2026 5వ రోజు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన హెచ్ ఆర్ మీట్ అత్యంత ఆసక్తిగా ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలతో విద్యార్థుల అనుసంధానం బలపడిందన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిభావంతులైన యువ ఇంజనీర్లతో నేరుగా మమేకమై మయ్యేశీదుకు సిద్ధమయ్యారు. ఇందులో ప్రముఖ సంస్థలైన జెకె టైర్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టీవీఎస్ మోటార్ కంపెనీ, వర్రా కొ ఉద్యోగాల నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ ప్రక్రియలో బాజా సే ఇండియా లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బ్యాట్ అనే సమగ్ర పరీక్షకు హాజరయ్యారు. ఈ బ్యాట్ పరీక్షలో సాధించిన ప్రతిభా ఆధారంగా సంస్థలు అభ్యర్థుల షార్ట్ లిస్ట్ చేసి ఆన్లైన్ అంచనాలు గ్రూప్ డిస్కషన్స్ హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలలో నియామక దశలకు ఆహ్వానిస్తారన్నారు. హెచ్ ఆర్ మీట్ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉన్న ప్రతిభావంతులైన అభ్యర్థుల సమూహం లభించిందన్నారు. దీని ఫలితంగా విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం కాకుండా నేరుగా పరిశ్రమలో స్థానం సంపాదించే అవకాశాన్ని పొందుతారని ఆయన తెలిపారు బాజా సే ఇండియా విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచుతూ ప్రముఖ ఆటోమేటివ్ తయారీ సంస్థలు ప్రతిభావంతులైన వారికి బాధ్యతలను చేపట్టే దిశగా బజాజ్ సే ఇండియా పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఆర్.ఐ.టి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే, బాజా సే ఇండియా భారతదేశ సలహాదారుగా వ్యవహరించిన డాక్టర్ కే సివోరా, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, కళాశాల మేనేజర్ బాపిరాజు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ టి ఎల్ ఎన్ సురేష్, లైబ్రేరియన్ ఆఫీసర్ మల్లికార్జున్, కళాశాల ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న ఆభరణాలు బాధితులకు అప్పగింత



**మక్తల్, మార్చి 02 (జనంసాక్షి) :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో కృష్ణ మండలం కున్సి గ్రామానికి చెందిన బూదూరోళ్ల ఆర్తి సాగర్, నిరంజన్ సాగర్ అనే వ్యక్తి మక్తల్ పట్టణంలోని ఒక జ్యువెలర్స్ షాప్ నుండి వివాహ కార్యక్రమం నిమిత్తం ఒక జత బంగారు కమ్మలు, ఒక బంగారు ముక్కుపుడక, ఒక జత వెండి మెట్టెలు కొనుగోలు చేసి స్వగ్రామానికి ఆటోలో బయలుదేరారు. మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆభరణాలు ఉన్న బ్యాగ్ పోగొట్టుకున్నట్లు గుర్తించారు. వెంటనే బాధితులు మక్తల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సమాచారం అందుకున్న మక్తల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, సిబ్బంది సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆభరణాలను గుర్తించి సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని బాధితునికి అప్పగించగా, వారు మక్తల్ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు విలువైన వస్తువులు తీసుకువెళ్తున్నప్పుడు మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ఏటిగడ్డ నరసింహారెడ్డి - రెడ్డి కన్వెన్షన్ నూతన కళ్యాణ మండపం

### ప్రారంభించిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మార్చి 2 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మంతటి చౌరస్తా దగ్గరలో నూతన రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించినటువంటి ఏటిగడ్డ నరసింహారెడ్డి- రెడ్డి కన్వెన్షన్, రెడ్డి సేవా సమితి నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో. గౌరవ అతిథిగా ఎంఎల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, కన్వెన్షన్ హాల్ అభివృద్ధికి అవసరమైన జనరేటర్, రహదారుల ఏర్పాటుతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కళ్యాణ మండపానికి ఒక కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినటువంటి ఏటిగడ్డ వెంకటేశ్వర్ రెడ్డి



హాజరయ్యి కళ్యాణ మండపం గురించి మాట్లాడుతూ.. రెడ్డి సేవా సమితి కోరిన మేరకు కళ్యాణ మండపానికి ఇంకా కొన్ని పనులు మిగిలిపోయినందున వాటికోసం వెంకటేశ్వర్ రెడ్డిని అడగగా 50 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, అలాగే పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు రెడ్డి సేవా సమితి ద్వారా నాణ్యమైన విద్య, ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు రావాలని ఆకాంక్షించారు. కన్వెన్షన్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, అవసరమైన ప్రతి పని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రెడ్డి సేవ సమితి సభ్యులు, బుట్టెంగారి మాధవరెడ్డి, ఎద్మ మధవరెడ్డి, ఇంజనీర్ కసిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, రెడ్డి సేవా సమితి సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాల వంట పాత్రల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

### నాగర్‌కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి



**నాగర్‌కర్నూల్, మార్చి 2 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించబడుతున్న 28 ప్రభుత్వ బి.సి ప్రీ-మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ వసతి గృహాలకు అవసరమైన 28 రకాల వంటపాత్రలు (ఖ్వఅంఅశ్రీం) మరియు ఇతర సామాగ్రి సరఫరా చేయుటకు, ప్రభుత్వ గుర్తింపు పొందిన మరియు చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆహ్వానించబడుతున్నవి. టెండర్ దరఖాస్తుదారులు రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) మొత్తాన్ని District B.C Development Officer, Nagarkurnool వారి పేరుమీద డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జమ చేయవలెను. టెండర్ షెడ్యూల్ ఫారములు 04-03-2026 నుండి 09-03-2026 వరకు ప్రతి రోజు ఉదయం 11 గం నుండి సాయంత్రం 4 గం. వరకు జిల్లా బి.సి అభివృద్ధి అధికారి కార్యాలయం, నాగర్ కర్నూల్ వద్ద పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ దరఖాస్తులను 10-03-2026 న సాయంత్రం 4.00 గంటలలోగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీల్డ్ బాక్స్‌లో వేయవలెను. గడువు తర్వాత వచ్చిన టెండర్లు పరిగణించబడవు. సమర్పించిన టెండర్లు 13-03-2026 న మధ్యాహ్నం 3 గంటలకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) / చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్ కర్నూల్ సమక్షంలో తెరవబడునని ఆయన తెలిపారు. ఈ టెండర్ ప్రక్రియను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నాగర్‌కర్నూల్‌కి పూర్తి అధికారము కలదు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ నాగర్‌కర్నూల్ జిల్లా ఆదేశాల మేరకు టెండర్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలు తెలిపారు.

## బీరప్ప గుడి వద్ద నీటి వసతి

### ఏర్పాటు చేసిన సర్పంచ్ స్వర్ణలత సురేందర్ రెడ్డి



**కోహెడ, మార్చి 02 (జనంసాక్షి) :** మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో కురుమల ఆరాధ్య దైవమైన భీరప్ప గుడి వద్ద కేంద్రమంత్రి బండి సంజయ్ నిధుల ద్వారా 2 లక్షల రూపాయలను ఎంపీ నిధుల నుండి బోర్ వేయించి దానికి మోటార్ బిగించి, సోమవారం తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి మోటార్, పైపులు ఫిటింగ్ చేయించారు. తీగలకుంటపల్లి కురుమ సంఘం ఆరాధ్య దైవం భీరప్ప దేవాలయం వద్ద సర్పంచ్ గెలవగానే బోర్ మోటార్ కేంద్రమంత్రి బండి సంజయన్న నిధులతో వేయిస్తానని మాట ఇచ్చిన నేపథ్యంలో కేంద్రమంత్రి ఎంపీ నిధుల నుండి బోర్ వేయించి మోటార్ పైప్ లు పంపించడంతో కురుమ సంఘం నాయకులు గ్రామ పంచాయతీ పాలకవర్గం తో కలిసి ప్రారంభించిన సందర్బంగా సర్పంచ్ మ్యాకాల స్వర్ణలత సురేందర్ రెడ్డి, గ్రామస్తులు కేంద్రమంత్రి బండి సంజయన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాగుల మహేష్, వార్డు సభ్యులు జాలిగం మనిషా -సంపత్,తాడిచెట్టు అపర్ణ -రాజు,దయ్యాల స్వప్న -మహేందర్,పెరుగు సంజీవరెడ్డి,రేవోజు శంకర్,యాటల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, కార్యదర్శి గౌతమ్, మాజీ సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, పొన్నాల శంకర్,నాయకులు కొమ్మిడి సంజీవరెడ్డి, ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి, కరెడ్ల నరసింహారెడ్డి, కరెడ్ల బాపిరెడ్డి, ఇట్టి రెడ్డి రాజిరెడ్డి, వట్టిపల్లి రాజేందర్ రెడ్డి, కోతి రాజయ్య, బట్టు రవీందర్ రెడ్డి, మెతుకు లక్ష్మారెడ్డి, మెతుకు రమణారెడ్డి, కూకట్ల శ్రీశైలం, బైరి మోహన్, కుకట్ల ఐలయ్య, భూమల్ల కనకయ్య , భూముల మల్లయ్య, దయ్యాల రాజు, చిగుళ్ల మల్లేశం, దయ్యాల రాజయ్య, ముత్త కొమురయ్య, శెట్టి రవి, మంద బీరయ్య, ఇరుమల్ల బుచ్చయ్య, బైరి శేఖర్, దయ్యాల అభిలాష్, కారోబార్ మెట్టు వెంకటరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# మూర్ఛ.. నాడీ సంబంధిత రుగ్మత

**మూర్ఛ అనేది పునరావృత మూర్ఛలతో కూడిన నాడీ సంబంధిత రుగ్మత. ముఖ్యంగా, మూర్ఛలు ఎల్లప్పుడూ నాటకీయంగా కనిపించవు. కొంతమంది పిల్లలు కొన్ని సెకన్ల పాటు ఖాళీగా చూస్తూ ఉండవచ్చు, వాక్యం మధ్యలో ఆగిపోవచ్చు లేదా కొద్దిసేపు గందరగోళంగా కనిపించవచ్చు. మరికొందరు కుదుపు కదలికలు లేదా పూర్తి శరీర మూర్ఛలను అనుభవించవచ్చు. మీ పిల్లల నిర్దిష్ట మూర్ఛ నమూనాను గుర్తించడం భయాందోళనలను తగ్గిస్తుంది మరియు ప్రశాంతంగా, తగిన చర్య తీసుకోవడానికి అనుమతిస్తుంది. జ్ఞానం భయాన్ని భర్తీ చేస్తుంది.**



మూర్ఛ చికిత్సలో అతి ముఖ్యమైన అంశాలలో ఒకటి మూర్ఛ ట్రిగ్గర్‌లను అర్థం చేసుకోవడం. ట్రిగ్గర్‌లు పిల్లల నుండి పిల్లలకు మారుతూ ఉంటాయి, కొన్ని నమూనాలు సాధారణంగా గమనించబడతాయి. నిద్ర లేకపోవడం అత్యంత శక్తివంతమైన ట్రిగ్గర్‌లలో ఒకటి; ఒక్క అర్ధరాత్రి కూడా మెదడు యొక్క మూర్ఛ పరిమితిని తగ్గిస్తుంది. ఆహార కారకాలు కూడా పాత్ర పోషిస్తాయి; భోజనం దాటవేయడం, ఎక్కువసేపు ఉపవాసం ఉండటం, నిర్జలీకరణం మరియు రక్తంలో చక్కెర స్థాయిలలో ఆకస్మిక హెచ్చుతగ్గులు సున్నితత్వాన్ని పెంచుతాయి. భావోద్వేగ ఒత్తిడి, ఉత్సాహం మరియు ఆందోళన కూడా కొంతమంది పిల్లలలో మూర్ఛలను రేకెత్తిస్తాయి. మందుల మోతాదులను కోల్పోవడం లేదా వాటిని సక్రమంగా తీసుకోకపోవడం ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. జ్వరం మరియు ఇన్ఫెక్షన్లు చిన్న పిల్లలలో, ముఖ్యంగా జ్వరసంబంధమైన ఎపిసోడ్‌లకు గురయ్యే వారిలో మూర్ఛలను రేకెత్తిస్తాయి. తక్కువ శాతం పిల్లలలో, మెరుస్తున్న లైట్లు లేదా ఎక్కువసేపు స్క్రీన్‌కు గురికావడం ట్రిగ్గర్‌లుగా పనిచేస్తాయి, ముఖ్యంగా స్క్రీన్ సమయం తగినంత నిద్రకు ఆటంకం కలిగించినప్పుడు.

మూర్ఛ సమయంలో ఎలా స్పందించాలో తెలుసుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మూర్ఛ సమయంలో, పిల్లవాడిని జాగ్రత్తగా పక్కకు తిప్పి, తలకు మెత్తగా కుషన్ పెట్టడం మరియు సమీపంలోని వస్తువులను క్లియర్ చేయడం వల్ల గాయం కాకుండా ఉంటుంది. నోటిలో ఏమీ ఉంచకూడదు మరియు కదలికలను అదుపు చేయకూడదు. చాలా మూర్ఛలు కొన్ని నిమిషాల్లోనే ఆగిపోతాయి. మూర్ఛ ఐదు నిమిషాల కంటే ఎక్కువ కాలం కొనసాగితే, కోలుకోకుండా పునరావృతమైతే, లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా తీవ్రమైన గాయాన్ని కలిగిస్తే అత్యవసర వైద్య సహాయం అవసరం.

ఇంట్లో భద్రతా చర్యలు స్వతంత్రతను పరిమితం చేయకుండా భరోసాను అందిస్తాయి. ఔషధాల యొక్క కట్టుబడి ఉండటం మూర్ఛ నియంత్రణకు మూలస్తంభంగా ఉంది. ప్రతి రోజు ఒకే సమయంలో స్థిరంగా తీసుకుంటే మూర్ఛ నిరోధక మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయి.



ఒక దినచర్యను ఏర్పాటు చేసుకోవడం – బహుశా మందుల సమయాన్ని పళ్ళు తోముకోవడం లేదా భోజన సమయాలతో అనుసంధానించడం – క్రమబద్ధతను కొనసాగించడంలో సహాయపడుతుంది. తల్లిదండ్రులు మగత, మానసిక స్థితి మార్పులు, తలతిరగడం లేదా చర్మపు దద్దుర్లు వంటి దుష్ప్రభావాల కోసం పర్యవేక్షించాలి మరియు ఆందోళనలు తలెత్తితే వెంటనే వారి వైద్యుడిని సంప్రదించాలి. వైద్య పర్యవేక్షణ లేకుండా అకస్మాత్తుగా మందులను ఆపడం వల్ల తీవ్రమైన మూర్ఛలు వస్తాయి మరియు వాటిని ఎల్లప్పుడూ నివారించాలి.

బాత్రూమ్‌లలో సాధారణ జాగ్రత్తలు, ఈత కొట్టేటప్పుడు పర్యవేక్షణ, మరియు మూర్ఛ ప్రథమ చికిత్స గురించి ఉపాధ్యాయులకు మరియు సంరక్షకులకు తెలియజేయడం సహాయక భద్రతా వలయాన్ని సృష్టిస్తాయి. అయితే, మూర్ఛ ఉన్న పిల్లలను అనవసరంగా పరిమితం చేయకూడదు. పాఠశాలలో పాల్గొనడం, సహేతుకమైన జాగ్రత్తలతో క్రీడలు, అభిరుచులు మరియు సామాజిక కార్యకలాపాలు ఆత్మవిశ్వాసం మరియు భావోద్వేగ బలాన్ని పెంపొందిస్తాయి.

మూర్ఛ యొక్క భావోద్వేగ కోణం కూడా అంతే ముఖ్యమైనది. కొంతమంది పిల్లలు బహిరంగంగా మూర్ఛ వస్తే ఇబ్బందిగా లేదా భయంగా అనిపించవచ్చు. ఇంట్లో బహిరంగ సంభాషణలు ఈ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తాయి. తల్లిదండ్రులు కనిపించే ఆందోళనతో కాకుండా ప్రశాంతమైన భరోసాతో స్పందించినప్పుడు, పిల్లలు స్థితిస్థాపకతను అభివృద్ధి చేసుకుంటారు. ఆందోళన లేదా తక్కువ మానసిక స్థితి కొనసాగే పరిస్థితులలో, వృత్తిపరమైన కౌన్సెలింగ్ విలువైన మద్దతును అందిస్తుంది.

రోజువారీ దినచర్యలలో స్థిరత్వం తరచుగా మెరుగైన మూర్ఛ నియంత్రణకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా నిద్ర, సమతుల్య భోజనం, తగినంత హైడ్రేషన్, యోగా లేదా తేలికపాటి వ్యాయామం వంటి ఒత్తిడి నిర్వహణ పద్ధతులు మరియు ఆలస్యంగా రాత్రి స్క్రీన్ ఎక్స్‌పోజర్ పరిమితంగా ఉండటం ఇవన్నీ నాడీ స్థిరత్వానికి దోహదం చేస్తాయి. చిన్న రోజువారీ అలవాట్లు కాలక్రమేణా అర్థవంతమైన తేడాను కలిగిస్తాయి.

చివరగా, తల్లిదండ్రులు తమ భావోద్వేగ శ్రేయస్సును జాగ్రత్తగా చూసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న బిడ్డకు మద్దతు ఇవ్వడం కష్టతరం కావచ్చు. ఆరోగ్య సంరక్షణ నిపుణుల నుండి మార్గదర్శకత్వం తీసుకోవడం, సహాయక బృందాలతో కనెక్ట్ అవ్వడం మరియు కుటుంబంలో బాధ్యతలను పంచుకోవడం వల్ల సంరక్షకుల అలసటను నివారించవచ్చు. తల్లిదండ్రులు సమాచారం మరియు మద్దతును అనుభవించినప్పుడు, పిల్లలు ఆ స్థిరత్వాన్ని గ్రహిస్తారు.

మూర్ఛ అనేది కలలకు మాత్రమే పరిమితం కాదు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న చాలా మంది పిల్లలు విద్యాపరంగా రాణిస్తారు, సృజనాత్మక ప్రతిభను అనుసరిస్తారు, క్రీడలలో పాల్గొంటారు మరియు స్వతంత్ర పెద్దలుగా ఎదుగుతారు. వైద్య సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులు మరియు కరుణతో కూడిన కుటుంబ మద్దతుతో, మూర్ఛ దాని నిర్వచించే లక్షణం కంటే జీవితంలో నిర్వహించదగిన భాగంగా మారుతుంది. జ్ఞానం, తయారీ, స్థిరమైన ప్రోత్సాహంతో, కుటుంబాలు తమ పిల్లలు మూర్ఛతో జీవించడానికి మాత్రమే కాకుండా – దానితో సంబంధం లేకుండా నమ్మకంగా బాగా జీవించడానికి కూడా అధికారం ఇస్తాయి.



**డాక్టర్ రోహిత్ కిరణ్ చెరుకూరి**
ఎంబిబిఎస్ (పీడియాట్రిక్స్),
ఫెలోషిప్ ఇన్ పీడియాట్రిక్ న్యూరాలజీ
ఎండి (పిజిడిడిఎన్),
కన్సల్టెంట్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్,
డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్

# రంజాన్ పవిత్రతకు నిదర్శనంగా ఇఫ్తార్ విందు

## తార్నాకలో మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం



**సికింద్రాబాద్ (జనంసాక్షి) :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని తమ నివాసంలో ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి గారు మాట్లాడుతూ, రంజాన్ మాసం త్యాగం, సహనం, మానవత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. మతాలకతీతంగా అందరూ ఐక్యతతో జీవించాలన్నదే ఈ పండుగ అసలైన సందేశమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు, శ్రీలత శోభన్‌రెడ్డికి, శోభన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి సేవాభావాన్ని కొనియాడారు. ఇలాంటి సౌహార్ద కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

# తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్‌గా పట్లోళ్ల నర్సింలు





**తాండూరు మార్చి 2(జనంసాక్షి) :** తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా మాజీ డీపీసీ సభ్యులు, పట్లోళ్ల నర్సింలు నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఉన్న సాయిపూర్ బాల్ రెడ్డి ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలును మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో మార్కెట్ కమిటి చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి పట్లోళ్ల నర్సింలు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కోసం, మార్కెట్ కమిటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.